క్లుప్తంగా

బాధిత కుటుంబానికి చేయూత



సరుకులు పంపిణీ చేస్తున్న సభ్యులు

లింగాపూర్: మండల కేంద్రానికి చెందిన ఆడే ఇందల్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ జాటోత్ దవీత్ కుమార్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యువరాజ్, సుశీల్, విశ్వ కాంత్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది'



క్రీడలు ప్రారంభిస్తున్న పాల్వాయి శ్రావణ్

బెజ్జూర్: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని బీజేపీ నాయకుడు పాల్వాయి శ్రావణ్ అన్నారు. మండలంలోని కుంటలమానేపల్లి గ్రామంలో కుమురంభీం స్మారక క్రీడోత్సవాల్లో భాగంగా కబడ్డీ, వాలీబాల్ క్రీడలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహద పడతాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న బీజేపీ నాయకులు

పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్లూర్ గ్రామానికి చెందిన చెన్నబోయిన మహేశ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చెక్కు మంజూరు కాగా శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు జునుగరి మధుకర్ అందజేశారు. ఆయన వెంట నాయకులు కుకిడే రాజేశ్వర్, సిర్పూరం భీమయ్య, దుర్గం శోభన్, భూరం శ్రీకాంత్, పాగిడె అనంతరావు తదిరులు ఉన్నారు.

సామాజిక కార్యకర్తలకు సన్మానం



సన్మానం చేస్తున్న ప్రవీణ్

పెంచికల్‌పేట్: మండలంలోని బొంబాయి గూడ గ్రామానికి చెందిన చప్పిడి ప్రకాశ్, ఎల్కపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల తిరుపతిలు చేస్తున్న సామాజిక సేవలు వెలకట్టలేనివని సమతా భారత్ ఐక్య వేదిక ప్రతినిధి డొంగ్రీ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇరువురిని శాలువాతో సన్మానించారు. బడిబయట పిల్లల గుర్తింపు, ప్రభుత్వ పథకాల ప్రచారం, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న కాలనీవాసులు

కాగజ్‌నగర్‌రూరల్: కాగజ్‌నగర్ పట్టణ సమీపంలోని పెద్దవాగు నుంచి పట్టణానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను మారుతినగర్ కాలనీవాసులు శుక్రవారం అడ్డుకున్నారు. ఇసుక ట్రాక్టర్ల వల్ల తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ట్రాక్టర్ల డ్రైవర్ల వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు.

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే 'పాల్వాయి'



తిరుమలలో ఎమ్మెల్యే హరీశ్‌బాబు

కాగజ్‌నగర్‌రూరల్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట ప్రవీణ్, హనుమంతరావు, శ్రీనివాస్ ఉన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

- ముందస్తు వేడుకలు నిర్వహించిన విద్యార్థినులు
- ఆకట్టుకున్న ముగ్గులు



దహెగాం: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

దహెగాం: మండల కేంద్రంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగురంగుల ముగ్గులు వేసి విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోల శారద మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలన్నారు. పండుగ ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: సంక్రాతి పండుగ పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలికలకు ముందస్తు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండలంలోని సరస్వతి శిశు మందిర్, బాలికల ఉన్నత పాఠశాలతో పాటు పలు పాఠశాలలో ముగ్గుల పోటీల్లో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెరమెరి: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ తరగతులకు చెందిన విద్యార్థినులు పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం ఆడే ప్రకాశ్, ఉపాధ్యాయులు నల్లగొండ రమేశ్, ప్రవీణ్, భరత్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, వాంకిడి కలాన్ ఎంపీపీఎస్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కేజీబీవీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో శివచరణ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో మీనా, ఉపాధ్యాయులు వినేశ్ ఉప్రే తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్వీ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ వాతావరణం ఉట్టిపడేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు బోగి మంటలు ఏర్పాటు చేసి వాటి చుట్టూ ఆడిపాడి ఉత్సాహంగా గడిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను తహసీల్దార్ రామ్మోహన్‌రావు పరిశీలించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేందుకు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం సంతోషకరమని తహసీల్దార్ అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సంజీవ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రెబ్బెన: ముగ్గులను పరిశీలిస్తున్న తహసీల్దార్ రామ్మోహన్‌రావు



ఆసిఫాబాద్‌రూరల్‌లో..



కెరమెరిలో..



వాంకిడి: కేజీబీవీలో..

సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జీఎం శ్రీనివాస్

రెబ్బెన: సింగరేణి సంస్థ అభివృద్ధికి సింగరేణి ఉద్యోగులు కృషి చేయాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గోలేటిటౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయం ఆవరణలో సింగరేణి క్యాలెండర్‌ను కార్యాలయ ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సంస్థలో పని చేసే ఉద్యోగులు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఏరియాకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. ఉద్యోగులందరూ సమష్టి కృషితో సింగరేణిని లాభాల బాటలో నడిపించాలని పేర్కొన్నారు. ఏఐటీయూసీ నాయకులు శేషశయనరావు, ఎస్‌వోటూజీఎం రాజమల్లు, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, డీజీఎం ఐఈడీ ఉజ్వల్‌కుమార్ బెహెరా, పర్సనల్ మేనేజర్ తిరుపతి, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణపై వినతి

రెబ్బెన: సింగరేణి యాజమాన్యం కార్పొరేట్ స్థాయిలో ఆహ్వానించే వాహనాల టెండర్ల దరఖాస్తు తేదీని పొడిగించి బ్యాడ్జీ నంబర్‌తో సంబంధం లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం కొత్తగూడెంలోని కార్పొరేట్ కార్యాలయంలో జీఎం ట్రాన్స్‌పోర్ట్ సీతారామంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల టెండర్ల దరఖాస్తు తేదీ శనివారంతో ముగియనుందన్నారు. కోల్‌బెల్ట్ వ్యాప్తంగా అనేక మంది మాజీ కార్మికుల పిల్లలు యాజమాన్యం పిలిచిన అద్దె వాహనాల టెండర్లకు దరఖాస్తు చేసుకోలేదన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని మరికొంత పొడిగించాలని కోరారు. అలాగే టెండర్లు వేసేందుకు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు బ్యాడ్జీ నంబర్ ఉండాలనే నిబంధనతో చాలా మంది మాజీ కార్మికుల పిల్లలు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారన్నారు. యాజమాన్యం బ్యాడ్జీ నంబర్ నిబంధన తొలగించి మాజీ కార్మికుల పిల్లలందరికి టెండర్లు వేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూదరి సాయి, మండల నాయకులు పర్వతి సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విధులకు ఆటంకం.. ఇద్దరు రిమాండ్

కౌటాల: పోలీస్ కానిస్టేబుళ్ల విధులకు ఆటంకం కలిగించినందుకు ఇద్దరు యువకులను రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై మధుకర్ శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. యాపలగూడ గ్రామానికి చెందిన యువకులు చాపిడి రాజేశ్వర్, తులసిరామ్ అనే ఇద్దరు అన్నదమ్ములు నాగపల్లి గ్రామానికి చెందిన కార్తీక్, గుర్లే అజయ్ అనే యువకులు ఈ నెల 8న యాపలగూడ గ్రామంలో గొడవ పడ్డారు. ఈ క్రమంలో కార్తీక్ అనే యువకుడు డయల్ 100కు కాల్ చేయడంతో విధుల్లో ఉన్న సాయిరాజ్‌గౌడ్, అజయ్ అనే ఇద్దరు కానిస్టేబుళ్లు సంఘటన స్థలానికి వెళ్లారు. గొడవను ఆపే ప్రయత్నం చేసిన ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లను రాజేశ్వర్, తులసిరామ్‌లు తోసివేసి వారి విధులకు ఆటంకం కలిగించారని ఎస్సై తెలిపారు. కానిస్టేబల్ సాయిరాజ్‌గౌడ్ ఫిర్యాదు మేరకు వారిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యుత్ బకాయిలు వసూలు చేయాలి

కెరమెరి: విద్యుత్ బకాయిలు సకాలంలో వసూలు చేయాలని విద్యుత్ శాఖ డీఈఈ జీవరత్నం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలను సందర్శించారు. వినియోగదారులతో మాట్లాడి విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పనులు చేసేటప్పుడు ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, వినియోగదారులతో సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రమేశ్, ఎస్‌ఎల్‌ఐ కుమారస్వామి, ఎల్‌ఐ ఆలం, ఆత్రం సుమాన్‌రావు, ఆర్టిజన్స్ ఆత్రం మారుతి, ముండే రవి, జగదీశ్, రవి తదితరులు ఉన్నారు.



విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న జీవరత్నం

'చలో మార్లవాయి' పోస్టర్ ఆవిష్కరణ

కెరమెరి: జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామంలో నేడు నిర్వహించే హైమన్‌డార్ఫ్ వర్ధంతి పురస్కరిచుకొని మండల కేంద్రంలో శుక్రవారం 'చలో మార్లవాయి' పోస్టర్లను ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు భరత్ భూషణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, నాయకులు తొడొసం జగన్నాథ్‌రావు, కుర్సెంగ చందు, సిడాం ధర్మూ, ఆత్రం భీంరావు, కుమురం భీంరావు, ఆత్రం రాము ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి



దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు

కాగజ్‌నగర్‌రూరల్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సర్‌సిల్క్‌కాలనీలోని లక్ష్మీనారాయణ దేవస్థానం, కాపువాడలోని వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా వైకుంఠద్వార దర్శనం, సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు, విష్ణు సహస్రనామ పారాయణం, ముక్కోటి దీపారాధన, రథోత్సవం నిర్వహించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

రెబ్బెన: మండలంలోని తుంగెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పూదరి హరీశ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు నిర్భయంగా వార్షిక పరీక్షలను ఎదుర్కోవాలన్నారు. ఈసారి పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసీరాం, టౌన్ అధ్యక్షుడు తిరుపతి, నాయకులు మల్లయ్య, హెచ్‌ఎం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమ సేవలకు పురస్కారం'

వాంకిడి: పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు సమష్టిగా ఉపాధ్యాయులు చేసిన ఉన్నత సేవలకు గుర్తింపుగా జిల్లాస్థాయిలో పాఠశాలకు ఉత్తమ పురస్కారం లభించిందని పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు ఉప్రె వినేశ్ అన్నారు. ఇటీవల వాంకిడి జెడ్పీఎస్ఎస్ పాఠశాల 'హైబిజ్ టీవీ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ పురస్కారం -2024' అందుకోగా పీఆర్టీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం నటరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు గిర్మాజీ, జీవన్, ఖాదర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కౌటాల: మండల ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీని శుక్రవారం స్థానిక బుద్ధ విహార్‌లో ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా జాడి నగేశ్, ఉపాధ్యక్షుడిగా పెరుగు రాజు, కార్యదర్శులుగా జుమిడి రాజు, జితేందర్, సభ్యులుగా శ్రీనివాస్, నాందేవ్, జీవన్, శంకర్, నారాయణలను ఎన్నుకున్నారు. ఫొటో, వీడియోగ్రాఫర్లు నరేశ్, భీమేశ్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

బెజ్జూర్: వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చనలు, అభిషేకం చేపట్టారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగిడిపల్లి మహేశ్, పావని దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.

రేపు ముగ్గుల పోటీలు

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పాత శ్రీనివాస్, ముక్క కృష్ణమూర్తి, కోశాధికారి కట్కూరి కిషోర్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మిరాజం ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మర్ సీజన్ యాక్షన్‌ప్లాన్, నెలవారీ మరమ్మతు పనుల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఫారెస్టు చెక్‌పోస్టు, న్యూ అండ్ ఓల్డ్ రాజంపేట, గుండి రోడ్డు మినహా జిల్లా కేంద్రంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాగజ్‌నగర్‌రూరల్: పట్టణంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్‌లలో నెలవారి మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ కమలాకర్ తెలిపారు.

హైకోర్టు స్టేతో సంబరాలు



బాణాసంచా కాలుస్తున్న గ్రామస్తులు

కౌటాల: కౌటాల గ్రామ పంచాయతీ పరిధిలో గల శివలింగపూర్‌ను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు ఇటీవల అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని స్థానికులు, నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో శివలింగపూర్ కొత్త గ్రామ పంచాయతీ ఏర్పాటుపై శుక్రవారం హైకోర్టు స్టే విధించగా స్థానిక కుమురం భీం చౌరస్తా వద్ద బాణసంచాలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. కౌటాలను రెండు జీపీలుగా విడదీస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమురం మాంతయ్య, బండి రాజేందర్‌గౌడ్, నక్క శంకర్, పెద్దపల్లి భీమయ్య, కుంచాల విజయ్, హన్మంతు, కైలాసం, వెంకటేశం, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణపై శిక్షణ



మాట్లాడుతున్న ఎఫ్‌ఆర్‌వో అనిల్

పెంచికల్‌పేట్: గ్రామపంచాయతీల్లో నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శులు, వనసేవకులకు, ఉపాధి హామీ సిబ్బందికి పెంచికల్‌పేట్ ఎఫ్‌ఆర్‌వో అనిల్, ఎంపీడీవో అల్బర్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నర్సరీల్లో బెడ్ల తయారీ, విత్తనాలను నాటడం, మొక్కల పెంపకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఏపీవో సతీశ్, ఉపాధిహామీ ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

ఘనంగా భీమన్న జాతర



జాతరకు తరలివచ్చిన భక్తులు

తిర్యాణి: మండలంలోని దంతన్‌పెల్లి గ్రామంలో శుక్రవారం భీమన్న జాతర ఘనంగా జరిగింది. జాతరకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర నేపథ్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఆత్రం లక్ష్మణ్, జాతర కమిటీ నిర్వాహకుడు ఆత్రం గంగారాం తదితరులు ఉన్నారు.



నృత్యం చేస్తున్న మహిళా భక్తులు



గాంధీ వేషధారణలో..

పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత

కెరమెరి: మండలంలోని సకారాంగూడ గ్రామంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షీటీమ్స్, గంజాయి నివారణ అవగాహన, సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై ఆటపాటల ద్వారా కళాకారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై గుంపుల విజయ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడవద్దని పేర్కొన్నారు. కళాకారులు రాంచదంర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత, సంఘవి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై విజయ్

పశువులు తరలిస్తున్న వాహనాల పట్టివేత

వాంకిడి: అక్రమంగా పశువులను తరలిస్తున్న రెండు బొలెరో వాహనాలను శుక్రవారం మండలంలోని టోల్‌ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. టోల్ ప్లాజా వద్ద తెల్లవారుజామున పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్న రెండు వాహనాలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన షిండే వికాస్, జడ్స్ మొంటు, సలీం ఖురేషి ఓ వాహనంలో, షేక్ అస్లామ్, సులేమాన్, ఆసిఫ్ మరో వాహనంలో 25 పశువులను తరలిస్తుండగా పట్టుబడ్డారు. పశువులను కాగజ్‌నగర్ గోశాలకు తరలించి ఆగురురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లో ఏఎస్సై పోశెట్టి, సిబ్బంది పాల్గొన్నారు.



పట్టుకున్న వాహనంతో పోలీసులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా :
9010608462
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కొమురంభీం ఆసిఫాబాద్ :
తిరుపతి, ACO - 7997958206
సిర్పూర్ కాగజ్‌నగర్ : కె.విజయ్‌కుమార్, S.R. - 7672055661
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899